తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
23 ఏప్రిల్ 2026
పేజీలు : 08
Follow :





# పేదోళ్ల కలెక్టర్

## రంగారెడ్డి జిల్లా బాస్

### వసతి గృహాల్లో విద్యార్థులతో కలిసి భోజనం

- విద్యార్థుల రైతుల సమస్యలపై వెంటనే చర్యలు
- వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి
- హర్షం వ్యక్తంచేస్తున్న జిల్లా ప్రజలు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :**

ఓ జిల్లా కలెక్టర్ అంటే హంగు ఆర్భాటాలతో కొన్ని ప్రాంతాల్లో కనిపిస్తుంటారు. కానీ ఈ కలెక్టర్ మాత్రం సాదాసీదాగా సమస్యలపై ఎవరు తనను కలవడానికి వచ్చినా రైతులతో పాటు విద్యార్థులు, వృద్ధులతో కలిసి మమేకమైపోతారు. వారి సమస్యలను విన్న వెంటనే పరిష్కార మార్గాలకు ఆదేశిస్తుంటారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సి.నారాయణరెడ్డి 16 నెలల్లో పేదోళ్ల కలెక్టర్ గా పేరు తెచ్చుకున్నారు. సమస్య ఆయన దృష్టికి వెళ్ళితే చాలు పరిష్కారమవుతుందనే నమ్మకం రంగారెడ్డి జిల్లా ప్రజల్లో నిండిపోయింది.

హాస్టల్స్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు మైనారిటీ సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు ఆహారాన్ని ఎలా పెడుతున్నారని తెలుసుకోవడానికి వెళ్లిన కలెక్టర్ ఆ విద్యార్థులతో పాటు కలిసి భోజనం చేశారు. సంక్షేమ వసతి గృహాలలో రెసిడెన్షియల్ పాఠశాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందుతుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి పెట్టి రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని వసతి గృహాల్లో నెలకొన్న చిన్న చిన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించడంతో పాటు ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సత్వరమే పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. సంక్షేమ వసతి గృహాలతో పాటు రెసిడెన్షియల్ పాఠశాలల్లో వంటగది పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తీసుకురావడం జరిగిందని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని, విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకునేలా విద్య బోధన చేయాలని సూచించారు. ఉపాధ్యాయ వృత్తి చాలా ఉత్తమమైనదని, రాబోయే తరాలను మంచి పౌరులుగా తీర్చిదిద్దే వృత్తిలో ఉన్నందున మంచి బోధనలను అందించాలన్నారు. ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచిస్తున్నారు.

అదేవిధంగా జిల్లాలో రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎప్పటికప్పుడు ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా తీసుకుంటున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు చేరవేసేలా నిరంతర శ్రామికుడిగా మారిపోయారు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి..!!



సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మరిన్ని క్లీన్ స్ట్రీట్ డ్రైవ్‌లను చేపట్టాలి : అరికెపూడి

మిగతా 5లో..

## కొత్త్రేపల్లి శివారులో ఫైరింగ్ శిక్షణ

- శిక్షణ ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎస్పీ
- ఒత్తిడిలో శిక్షణ ఎంతో దోహదపడుతుంది
- వికారాబాద్ ఎస్పీ స్నేహమేహ్రా



**ప్రైవేటు పాఠశాల వద్దు.. మన బొంరాస్ పేట జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ముద్దు**

2026-2027 సంవత్సరానికి గాను అడ్మిషన్ల కోసం ఉపాధ్యాయుల బడిబాట

5

# ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

## సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య




**హయత్ నగర్, ఏప్రిల్ 22 (జనం సాక్షి)** హయత్ నగర్ బస్ డిపో వద్ద ఆర్టీసీ జేఏసీ ఇచ్చిన సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఆర్టీసీ కార్మికులకు సిఐటియు నాయకులు తమ మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేయాలని, పే స్కేల్ ను అమలు చేయాలని, కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి, సిఐటియు హయత్ నగర్ సర్కిల్ కన్వీనర్ చింతపల్లి కృష్ణయ్య, సిఐటియు ట్రాన్స్పోర్ట్ జిల్లా అధ్యక్షులు ముషం నరహరి, ఎస్ డబ్ల్యూ ఎఫ్ నాయకులు పబ్బు సత్యనారాయణ, రాచూరి బిక్షపతి , సిఐటియు నాయకులు బూరెలు భాస్కర్, చిట్యాల జనార్దన్ రెడ్డి, నాంపల్లి శ్రీనివాస్, ఆర్టీసీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో వాహనాల వేలంపాట

## హయత్ నగర్ ఎక్సైజ్ సి.ఐ.జె ధన్వంత్ రెడ్డి

**హయత్ నగర్ ఏప్రిల్ 20 జనం సాక్షి** హయత్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ రకాల కేసులలో పట్టుబడ్డ (12) వాహనాలు, చట్ట ప్రకారం నిబంధనల మేరకు 21.04.2026 అనగా మంగళవారం నాడు ఉదయం 10 గంటలకు వేలం పాట నిర్వహింపబడుతుందని, తగిన సమాచారం కోసం (8712658743) కి ఫోన్ ద్వారా గానీ, లేదా నేరుగా గానీ సంప్రదించగలరని హయత్ నగర్ ఎక్సైజ్ సి.ఐ. జె ధన్వంత్ రెడ్డి తెలిపారు.

# హబ్సిగూడలో చలివేంద్రం ప్రారంభం

**హబ్సిగూడ/ ఉప్పల్ ఏప్రిల్ 22 ( జనం సాక్షి ) :** ఉప్పల్ నియోజకవర్గంలోని హబ్సిగూడ మెయిన్ రోడ్, ఓల్డ్ పెట్రోల్ బంక్ సమీపంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కాలేరు జై నవీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎండల కాలంలో తాగునీటి కొరత తీవ్రంగా ఉంటుందని, అలాంటి సమయంలో ప్రజలకు చల్లని త్రాగునీరు అందించేందుకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ముఖ్యంగా రోజువారీ కూలీలు, ప్రయాణికులు, వృద్ధులు మరియు రోడ్డుపై వెళ్లే ప్రజలకు ఇది పెద్ద ఉపశమనం కలిగిస్తుందని అన్నారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పరిశుభ్రమైన నీటిని అందించేందుకు నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా నియోజకవర్గంలోని మరిన్ని ప్రాంతాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు ఉపయోగపడేలా పనిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పసుల ప్రభాకర్ రెడ్డి, సిహెచ్ లక్ష్మీనారాయణ, రజిత రెడ్డి, మనోహర్, సంజయ్ జెన్, లింగ నాయక్, రవి నాయక్, కిషోర్ నాయక్, మొహమ్మద్ రహ్మాన్, కైసర్, నాని, రవి ప్రసాద్, మహేందర్, సందీప్, ఫైసల్ బాబు, మహేందర్ నాయక్, శృతి కుటుంబ సభ్యులు కాలేరు సురేందర్, కాలేరు ప్రణతి, అలాగే బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఎఫ్ఎసిఆర్డబ్ల్యుఏ

**రాజేంద్రనగర్, ఏప్రిల్22(జనంసాక్షి)** అల్కాపూర్, మణికొండ ప్రాంతాలకు చెందిన అన్ని కాలనీల సంక్షేమ సంఘాల సమాఖ్య ప్రతినిధులు(ఎఫ్ఎసిఆర్డబ్ల్యుఏ) పుప్పాలగూడ సబ్‌స్టేషన్‌లో టీజీఎస్పీడీసీఎల్ అధికారులను కలిశారు. ఈ సమావేశంలో సిఎండి జితేష్ వి పటిల్, డైరెక్టర్ నరసింహులు, ఎస్ఈ చంద్రశేఖర్, డీఈ రమేష్ చంద్రతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. మణికొండ ప్రాంతానికి సంబంధించిన కొత్త సబ్‌స్టేషన్ నిర్మాణం, విద్యుత్ స్థంభాల మార్పిడి (షిఫ్టింగ్), అండర్‌గ్రౌండ్ కేబులింగ్ వంటి ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చించారు.అధికారులు ఈ అంశాలపై సానుకూలంగా స్పందిస్తూ, పనులను వేగవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బాబు రావు, శంకర్ దేవ్, డా. పి. అవినాష్, రామయ్య, పులి మల్లికార్జున రావు, శ్రీధర్ చకిలం, రాజు మాముల్ల, ప్రదీప్ కుమార్ రెడ్డి, ఎస్వీఎస్ఎస్ శర్మ, మహేందర్ చారి పాల్గొన్నారు.



# ఐక్యతతో పోరాట సభను విజయవంతం చేయాలి

**మల్కాజిగిరి ఏప్రిల్ 22(జనంసాక్షి)** తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కల్వకుంట్ల కవిత నాయకత్వంలో నిర్వహించనున్న తెలంగాణ ప్రజల గొంతు రాజకీయ పోరాట సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. మద్దాలి సాయికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు సఫిల్ గూడా లోని కట్ట మైసమ్మ ఆలయంలో రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మౌలాలి దర్గాను సందర్శించి చాదర్ సమర్పించారు. అక్కడి నుంచి బీతల చర్చికి వెళ్లి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. తెలంగాణ ప్రజల గొంతుకను వినిపించేందుకు నిర్వహిస్తున్న ఈ పోరాట సభ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాముడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ. ఈ నెల 25న మునిరాబాద్‌లోని అద్వైయ కన్వెన్షన్ వేదికగా జరగనున్న మహాసభకు మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి ప్రజలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. మన హక్కుల కోసం జరిగే ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు లలిత యాదవ్, ఉప్పల్ ఇంచార్జ్ వేముల భవాని, సీనియర్ నాయకులు కుసుమ రజిత, నవీన్ యాదవ్, శ్రావణ ముదిరాజ్, విజయలక్ష్మి ముదిరాజ్, రామా, విద్యార్థి విభాగం నాయకుడు సాయి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



# స్విమ్మింగ్ పూల్లో పడి బాలుడు మృతి

**రాజేంద్రనగర్,ఏప్రిల్22(జనంసాక్షి)** నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి ప్రకారం మల్లపు దినేష్ రెడ్డి (38), వ్యాపారి, రాజపుష్ప ప్రోవిన్షియా అపార్ట్‌మెంట్స్ నివాసి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఏప్రిల్ 15న విశాఖపట్నం వెళ్లిన సమయంలో, ఏప్రిల్ 16న ఉదయం ఆయన భార్య సమాచారం మేరకు, వారి మూడున్నర సంవత్సరాల కుమారుడు రిషాన్ రెడ్డి అపార్ట్‌మెంట్ క్లబ్ హౌస్‌లోని స్విమ్మింగ్ పూల్‌లో ప్రమాదవశాత్తు పడిపడి మునిగిపోయాడు.బాలుడిని తొలుత మెడికవర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స



కోసం రేన్‌బో హాస్పిటల్‌కు మార్చారు. అయినప్పటికీ ఆరోగ్యం విషమించడంతో వైద్యుల సూచన మేరకు ఇంటికి తీసుకెళు ్తుండగా బుధవారం ఉదయం బాలుడు మృతి చెందాడు. ఈ ఘటనపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసుకునే వరకు సమ్మె విరమించేది లేదు

## బహుజన వర్కర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సాయమోల్ల నర్సింలు

**మోమిన్ పేట ఏప్రిల్ 22 ( జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసుకొని ఆర్టీసీ కార్మికులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర బహుజన వర్కర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సాయమోల్ల నర్సింలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆర్టీసీ కార్మికుల సమ్మెలో భాగంగా ఆర్టీసీ కార్మికులతో పెట్టుకుంటే ఏ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో నిలువలేదని ఆయన గుర్తు చేశారు. ప్రజా పాలన ప్రభుత్వం లో ప్రజలందరికీ న్యాయం చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులను వారి సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. టి ఎస్ ఆర్ టి సి ని రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేసుకొని ఆర్టీసీ కార్మికుల 32 డిమాండ్లను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు ఆర్టీసీని విలీనం చేసినంత వరకు ఎట్టి పరిస్థితుల్లో సమ్మె విరమించబోమని ఆయన హెచ్చరించారు



# గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్దాం

## చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల **ఏప్రిల్22(జనంసాక్షి)** : గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తామని గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధికి సహకరిస్తాం అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మొయినాబాద్ మండల కేంద్రంలోని బాకారం జాగీర్ లో గ్రామ అభివృద్ధిలో భాగంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ మరియు వార్డు సభ్యులతో కలిసి 45లక్షల ఎవీణూా నిధులతో అంతర్గత సీసీ రోడ్డు మరియు ాజుణ వీధి దీపాల శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులు గ్రామ సీనియర్ నాయకులు మున్సిపాలిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కమలానగర్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో గంట ప్యానల్ ఘన విజయం



**కాప్రా, ఏప్రిల్ 22 (జనంసాక్షి ) :** కాప్రా సర్కిల్ పరిధిలోని కమలానగర్‌లో సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఉత్కంఠభరితంగా జరిగాయి. మొత్తం 11 సభ్యులతో పోటీకి దిగిన గంట ప్యానల్‌కు సభ్యుల నుంచి విశేష మద్దతు లభించగా, ఆ ప్యానల్‌కు చెందిన 9 మంది అభ్యర్థులు విజయం సాధించారు. స్టార్ ప్యానల్ అభ్యర్థులు గంట ప్యానల్‌కు గట్టి పోటీ ఇచ్చినప్పటికీ ఇద్దరు విజయం సాధించి 9 మంది సభ్యులు స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. అయినప్పటికీ ఈ పోటీ ఎన్నికలను మరింత రసవత్తరంగా మార్చింది. అధ్యక్షులుగా సిన్ రావ్, ప్రధాన కార్యదర్శిగా జివి నారాయణ, కోశాధికారిగా టి హేమలత, (స్టార్ ప్యానల్), ఉపాధ్యక్షులు వై రాజేశ్వర్, (స్టార్ ప్యానల్) సంయుక్త కార్యదర్శిగా ఆర్ ముత్యాలు, డైరెక్టర్స్‌గా పి గణపతి రెడ్డి, ఎస్ ఎస్ వి ప్రసాద్, ఆర్ రవీంద్రనథ్ చార్యులు, ఏం సాంబశివరావు,పైళ్ళ శంకర్ రెడ్డి, కె యశోద దేవి విజయం సాధించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా సి ఎన్ రావ్ రావు, జీవి నారాయణ మాట్లాడుతూ కమిటీ సభ్యుల సహకారంతో సీనియర్ సిటిజన్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే కార్యాలయంలో మౌలిక సదుపాయాల కల్పనకు ఎల్లవేళలా అందుబాటులో హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను కమల నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు బూడిద జనార్దన్ గౌడ్, దత్తు, పెంటయ్య గౌడ్ తదితరులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను నిలిపివేస్తూ హైకోర్టు తీర్పు

**హర్షం వ్యక్తంచేసిన మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్**



**తలకొండపల్లి ఏప్రిల్ 22(జనంసాక్షి):** కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ నివేదికకు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గారు హర్షం వ్యక్తం చేశారు.కమిషన్ నివేదిక ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్ట్ ఆదేశించడంతో న్యాయం గెలిచిందన్నారు.తెలంగాణను సస్యశ్యామలం చేసిన కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కాంగ్రెస్,బీజేపీ లు అడ్డగోలుగా విమర్శలు చేసి రాజకీయ లబ్ధి పొందారని,కేసీఆర్ ప్రతిష్ట దెబ్బతీసేందుకు కుట్ర పన్నారని మండిపడ్డారు.కానీ న్యాయ స్థానాలపై నమ్మకంతో కేసీఆర్,హరీష్ రావు పోరాడగా చివరకు నిజం గెలిచిందన్నారు..ఇకనైనా కాంగ్రెస్ పార్టీ రాజకీయ కక్ష్యలు,వేధింపులు మానుకోవాలని,పాలనపై దృష్టి సారించాలని సూచించారు.కాంగ్రెస్,బీజేపీలకు కోర్టు తీర్పుతో నైనా కనువిప్పు కలగాలని ఆకాంక్షించారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలి**

**ముఖ్యమంత్రి కి టియుజేఏసీ అధ్యక్షుడు తుమ్మల ప్రఫుల్ రామ్ రెడ్డి లేఖ**



**ముషీరాబాద్, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** టీఎస్ఆర్టీసీ రోజుకు 90 లక్షల మందికి పైగా ప్రయాణికులకు సేవలందిస్తోందనీ, ఈ సేవలు బలహీనపడటం వల్ల విద్యార్థులు, మహిళలు, రోజువారీ కూలీలు, గ్రామీణ ప్రయాణికులు తీవ్రంగా నష్టపోతున్నారనీ, తక్షణమే టీఎస్ఆర్టీసీ యాజమాన్యం, సంఘాలు, ప్రభుత్వంతో త్రైపాక్షిక చర్చలు జరిపి పునరుద్ధరణ ప్రణాళిక రూపొందించాలనీ, ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలని టియుజేఏసీ అధ్యక్షుడు తుమ్మల ప్రఫుల్ రామ్ రెడ్డి లేఖద్వారా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమంలో, కోవిడ్ సమయంలో టీఎస్ఆర్టీసీ ఉద్యోగులు ముందు వరుసలో నిలిచారనీ, టీఎస్ఆర్టీసీని కాపాడటం అంటే తెలంగాణ జీవనాడిని, 45,000 కుటుంబాల జీవనోపాధిని కాపాడటమేనన్నారు.

## పుప్పాలగూడ సబ్‌స్టేషన్‌లోటీజీఎస్పీడీసీఎల్ సీఎండీతో సిటిజన్స్ కౌన్సిల్ సమావేశం



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 22(జనంసాక్షి) :** మణికొండ నేక్నాపూర్ విద్యుత్ సమస్యలపై ది కౌన్సిల్ సిటిజన్ సభ్యులు అధికారుల దృష్టికి తీసుకురావడంతో, టీజీఎస్పీడీసీఎల్ ఆహ్వానం మేరకు ది సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు బి. ఉపేందర్‌నాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి షైక్ ఆరిఫ్ మహమ్మద్ పుప్పలగూడ సబ్‌స్టేషన్‌లో సీఎండీ జితేష్ పాటిల్, ఐఏఎస్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రజలకు సంబంధించిన పలు కీలక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.అధ్యక్షుడు ఉపేందర్‌నాథ్ రెడ్డి ప్రాంతంలో వంగిపోయిన, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాల సమస్యను ప్రస్తావించి, నెక్నాంపూర్‌లో పెరుగుతున్న అవసరాల దృష్ట్యా కొత్త సబ్‌స్టేషన్ ఏర్పాటు అత్యవసరమని సూచించారు. ప్రధాన కార్యదర్శి ఆరిఫ్ మహమ్మద్ ఇబ్రహీంబాగ్ డీఈ, నర్సింగి ఏఈల సేవలను ప్రశంసిస్తూ, వాట్సాప్ గ్రూపుల ద్వారా వేగవంతమైన స్పందనపై అభినందించారు. అలాగే అండర్‌గ్రౌండ్ కేబులింగ్‌కు సమయం పట్టే నేపథ్యంలో, పాత సర్వీస్ లైన్లను వెంటనే మార్చాలని, తద్వారా విద్యుత్ అంతరాయాలను తగ్గించవచ్చని తెలిపారు. పెరుగుతున్న విద్యుత్ లోడ్‌ను దృష్టిలో ఉంచుకుని అవసరమైన ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల అప్‌గ్రేడేషన్ చేయాలని సూచించారు.

## ధరిత్రి దినోత్సవం ఘనంగా జరుపుకోవాలి




**అంబర్పేట్ ఏప్రిల్ 22( జనం సాక్షి) :** పుడమి తల్లిపై జీవరాశి మనుగడకు ఆధారమైన భూమాతను పరిరక్షించుకోవలసిన అవసరం ఎంతో ఉందని అంబర్పేట్ డిప్యూటీ ఎమ్మార్వో బలరాం ఒక సందేశంలో తెలిపారు. కాలుష్య రహిత సమాజం కోసం ప్రతి వ్యక్తి తన పుట్టినరోజున ఒక మొక్కను నా టే సాంప్రదాయం రావాలన్నారు. కార్బన్ ఉద్గారాలు వెదజల్లే వాహనాలను నియంత్రించి విద్యుత్ వాహనాలను వినియోగంలోకి తేవాలన్నారు. భూతాపం నుండి రక్షించబడాలంటే హరితవనాలను అభివృద్ధి పరచాలన్నారు. స్వచ్ఛమైన గాలిని నీటిని ముందు తరాలకు అందించాలని దానికోసం మనందరం ఎంతో కృషి చేసి మన పరిసర ప్రాంతాలలో ఖాళీ ఉన్నచోట మొక్కలు నాటాలన్నారు.విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండే పర్యావరణం పై, భూగోళంపై అవగాహన కల్పించి, భూ మండలాన్ని కాపాడాలి అని తెలియజేశారు.

## చేవెళ్ల మున్సిపల్ వార్డులలో దోమల నివారణకు చర్యలు




**చేవెళ్ల, ఏప్రిల్ 22 (జనంసాక్షి)** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో 14,15,16,18 వార్డులలో దోమల నివారణ కొరకై పాకింగ్ యంత్రముతో పొగ కొట్టించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు బండారి శైలజా ఆగి రెడ్డి, మంగలి కల్యాణి యాదగిరి, మద్దెల శ్రీనివాస్, కృష్ణా నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, బండారి ఆగి రెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

### మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు అస్తమయంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంతాపం

**ముషీరాబాద్, ఏప్రిల్ 22 (జనం సాక్షి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు పరమపదించడం పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వారి మృతి తెలుగు రాష్ట్రాలకు తీరని లోటనీ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. వారి కుమారుడు ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ కి, వారి కుటుంబ సభ్యులందరికీ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. వారి విశేష అనుభవంతో దశాబ్దాలపాటు తెలుగు రాజకీయాల్లో, ప్రజాసేవలో, పరిపాలనలపై చెరగని ముద్రవేశారనీ,మృదుస్వభావి, సౌమ్యుడు అయిన నాదెండ్ల భాస్కరరావు, గత కొద్ది రోజులుగా భారత ప్రధాని నరేరంద్రమోదీ నాయకత్వం లో దేశం ఉజ్వల భవిష్యత్తును విశ్వసిస్తూ బీజేపీలో చేరిన విషయాన్ని గుర్తుచేశారు.

## ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట

**కాంగ్రెస్ పార్టీ యాచారం మండల నాయకుడు గౌరారం వెంకట్ రెడ్డి**



**యాచారం, ఏప్రిల్ 22 (జనంసాక్షి ):** అన్ని వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ మండల నాయకులు గౌరారం వెంకటరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధికి సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆదరిస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో నియోజకవర్గం శరవేగంగా అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధిస్తుందని చెప్పారు. ప్రజా సంక్షేమం దృష్ట్యా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇతర సంక్షేమ పథకాలతో ప్రజలందరికీ లబ్ధి చేకూరుతుందని చెప్పారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు విరివిగా కొనసాగుతున్నాయని రాబోయే కాలంలో మరిన్ని అభివృద్ధి పనుల్ని చేపట్టనున్నారని చెప్పారు.

# ఎండి లాయక్‌అలీ కుమారుని వివాహానికి స్పీకర్ హాజరు

**మోమిన్ పేట ఏప్రిల్ 22 ( జనం సాక్షి)** వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం అధ్యక్షులు ఎండి లాయక్ అలీ రెండవ కుమారుడు ఎండి అక్రమ్ వివాహం ఇటీవలే జరిగింది వివాహ విందు. కార్యక్రమానికి తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై వధువు వధువులను ఆశీర్వదించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి అస్లం. శాసన సభాపతిని స్వాగతం పలికి ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు మన్నే శంకర్ యాదవ్ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు కోసిగి సురేందర్ జిల్లా నాయకులు వేమారెడ్డి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు



# విద్యుత్ సమస్యల పరిష్కారానికి సమావేశం

**రాజేంద్రనగర్, ఏప్రిల్22(జనంసాక్షి)** అల్కాపూర్, మణికొండ ప్రాంతాలకు చెందిన అన్ని కాలనీల సంక్షేమ సంఘాల సమాఖ్య ప్రతినిధులు(ఎఫ్ఎసిఆర్డబ్ల్యుఏ) పుప్పాలగూడ సబ్‌స్టేషన్‌లో టీజీఎస్పీడీసీఎల్ అధికారులను కలిశారు. ఈ సమావేశంలో సిఎండి జితేష్ వి పటిల్, డైరెక్టర్ నరసింహులు, ఎస్ఈ చంద్రశేఖర్, డీఈ రమేష్ చంద్రతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. మణికొండ ప్రాంతానికి సంబంధించిన కొత్త సబ్‌స్టేషన్ నిర్మాణం, విద్యుత్ స్థంభాల మార్పిడి (షిఫ్టింగ్), అండర్‌గ్రౌండ్ కేబులింగ్ వంటి ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చించారు.అధికారులు ఈ అంశాలపై సానుకూలంగా స్పందిస్తూ, పనులను వేగవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బాబు రావు, శంకర్ దేవ్, డా. పి. అవినాష్, రామయ్య, పులి మల్లికార్జున రావు, శ్రీధర్ చకిలం, రాజు మాముల్ల, ప్రదీప్ కుమార్ రెడ్డి, ఎస్‌వీఎన్ఎస్ శర్మ, మహేందర్ చారి పాల్గొన్నారు.

# పొట్టి సత్తయ్య జ్ఞాపకార్థంతో చలివేంద్రం ఏర్పాటు

**జిల్లేడు చౌదరిగుడా (జనంసాక్షి)** భానుడు భగభగ మండడంతో బాటసారిలకు దాహం తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు చాలా ముఖ్యమైనది జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో తండ్రి పొట్టి సత్తయ్య జ్ఞాపకార్థంతో వారి కుటుంబ సభ్యులతో కలిసి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు ముఖ్య అతిథులుగా జాతీయ బిసి సేన అధ్యక్షుడు బర్క కృష్ణ, పంచాయతీ రాజ్ సీఈవో, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఉపతసిల్దార్ భాస్కర్, ఎస్సై విజయ్. హాజరై రెబ్బెన కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పొట్టి సత్తయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దహనం

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 22(జనంసాక్షి)** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే , భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం కాటేదాన్ సర్కిల్ వద్ద, బీజేపీ మైలార్దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు సురెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.మల్లికార్జున ఖర్గే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రముఖ నాయకులు ప్రజాప్రతినిధులు బాధ్యతతో మాట్లాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, జిల్లా ఇంచార్జ్ వెంకట్రమణ గుప్తా , రావులు భాస్కర్, బొమ్మ రాజు నర్సింహా, నవర మురళీధర్ రెడ్డి,, వై నర్సు రెడ్డి , గూడూరి అంజి, కొండాల్, జే ప్రేమ్ గణేష్ , వేణు , శ్రీనివాస్ గకార్యకర్తలు పాల్గొని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఉప్పరపల్లి చౌరస్తాలో.ఖర్గే అనుచిత వ్యాఖ్యలపై ఉప్పరపల్లి చౌరస్తాలో రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి ఖర్గే దిష్టిబొమ్మ దహనం చేశారు.తమిళనాడు ఎన్నికల ప్రచారంలో నరేంద్ర మోడీ పై ఖర్గే చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ వైస్ శ్రీధర్, బాల్ రెడ్డి, వనిత రెడ్డి, బాబురావు, శ్రీకాంత్ రెడ్డి, బండారి బాలకృష్ణ, రజనీకాంత్ గుప్తా, తిరుమలేష్, రాజశేఖర్ రెడ్డి, పవన్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, సరిత రెడ్డి, అంబికా, రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంజనీరింగ్, డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలి

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

**బోడుప్పల్- జనంసాక్షి** ఆర్టీసీ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మె సందర్భంగా ఉప్పల్ డిపో వద్ద ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ సంఘీభావం తెలియజేయడం జరిగింది. పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని చేస్తున్న సమ్మెకు ఏఐఎస్ఎఫ్ మద్దతు ఇస్తుందని, ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని, ఈరోజు నుండి రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు సమ్మె చేయడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయని, ఈరోజు నుండి ఆర్టీసీ కార్మికుల సమ్మె ప్రారంభం వల్ల ఇంజనీరింగ్ ,డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు బస్సులు లేక చాలా ఇబ్బందులు పడి సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోలేకపోయారని, మహిళలకు ఉచిత బస్ నేపథ్యంలో ప్రతి విద్యార్థిని ఆర్టీసీ బస్సులోనే ప్రయాణిస్తు కళాశాలలకు వస్తున్నారని, అదేవిధంగా విద్యార్థులు ఆర్టీసీ బస్ పాస్ ల ద్వారా మారుమూల ప్రాంతాలు ,పల్లెటూరుల నుండి కళాశాలలకు వస్తున్నారని, అధికంగా విద్యార్థులు ఆర్టీసీ బస్సులు ఉపయోగిస్తున్నారని, అలాంటప్పుడు పరీక్షల సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతారని, రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నత విద్యాశాఖ, జేఎన్టీయూ అధికారులు వెంటనే విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా సెమిస్టర్ పరీక్షలను సమ్మె విరమణ అయ్యే వరకు తాత్కాలికంగా వాయిదా వేయాలని, విద్యార్థుల భవిష్యత్ కి ఇబ్బంది లేకుండా అధికారులు ఆలోచించాలని,అదేవిధంగా రేపటి నుండి పాఠశాలలకు కూడా సెలవులు నేపథ్యంలో సంక్షేమ హాస్టల్, గురుకులాల్లో ఉండే విద్యార్థులు ఇంటికి వెళ్లడానికి కూడా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉంటుందని, ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల 32 న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ,గతంలో రేవంత్ రెడ్డి ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు తమ అధికారంలోకి వస్తే ఆర్టీసీ కార్మికుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని, ఆర్టీసీలో గుర్తింపు సంఘాల ఎన్నికల నిర్వహిస్తామని ఇంకా అనేక హామీలు ఇచ్చి ఇప్పటికీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తా ఉన్న కమిటీలు వేసి కాలయాపన చేస్తున్నారు తప్ప ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించడం పూర్తిగా విఫలం చెందారని ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్య ధోరణిని ఖండిస్తూ ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తున్నారని వెంటనే ప్రభుత్వం వారి డిమాండ్లను పరిష్కరించాలని పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.



# ఇంద్రారెడ్డికి ఘన నివాళులు

**మొయినాబాద్, ఏప్రిల్ 22, జనంసాక్షి:** మాజీ హోంమంత్రి స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి వర్ధంతిని మొయినాబాద్ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి సబితా రెడ్డి పాల్గొని ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు ఇంద్రారెడ్డి అని అన్నారు. ఇంద్రారెడ్డి చేవెళ్ల ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని అన్నారు. అలాగే రంగారెడ్డి జిల్లా అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఇంద్రారెడ్డి చేసిన సేవలను నేతలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దాడి శోభా వెంకటరెడ్డి జిల్లా నాయకులు కొంపల్లి అనంతరెడ్డి నరసింహారెడ్డి మాణిక్ రెడ్డి శ్రీనివాస్ మై బై రావు సుధాకర్ యాదవ్ కొత్తపల్లి తిరుపతిరెడ్డి వడ్డే రాజు జగన్మోహన్ రెడ్డి జై వంతు సురేష్ యాదవ్ సాయిలు సర్పంచ్ కృష్ణ ఉపసర్పంచ్ జితేందర్ రెడ్డి మన్నే ప్రభాకర్ రెడ్డి సాయి సాయి రెడ్డి సంగమయ్య గౌడ్ నాగరాజు పార్టీనాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# ఉద్యోగరీత్యా పదవి విరమణ సహజమే

**శంకర్ పల్లి, ఏప్రిల్ 22(జనం సాక్షి)** మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్ పదవి విరమణ కార్యక్రమం బుధవారం బద్దం సురేందర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య రావటం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 2015లో జులై 10న జన్వాడ గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులుగా పదవి బాధ్యతలు చేపట్టి, మండల విద్యాధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టి సుదీర్ఘంగా అధికార విధులు నిర్వహించడం గర్వించదగ్గ విషయమని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కొనియాడారు. స్థానిక శాసనసభ్యులు కాల యాదయ్య మాట్లాడుతూ మండల విద్యాధికారి ఎస్ జి టి గా 1989లో సెలెక్ట్ అయి నేటికి 41 సంవత్సరాలు పూర్తి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారితో పాటు వివిధ మండలాల విద్యాధికారులు స్థానిక రాజకీయ నేతలు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బంధు వర్గం, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన 8 ట్రాక్టర్ల ఇసుక డంపులు సీజ్



**బొంరాస్ పేట, ఏప్రిల్ 22 (జనం సాక్షి):**మండల పరిధిలోని దుప్చర్ల గ్రామ శివారు పరిధిలోని బయన్నగుట్ట సమీపంలో అక్రమంగా నిల్వ చేసి ఉంచిన 8 ట్రాక్టర్ల ఇసుక డంపులను బుధవారం సీజ్ చేయడం జరిగిందని ఆర్ఐ శిరీష వెల్లడించారు.రెవిన్యూ, పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో జరిపిన దాడుల్లో పట్టుబడిన ఇసుకను నేడు గురువారం వేలంపాట నిర్వహించడం జరుగుతుందన్నారు.దాడుల్లో ఏఎస్ఐ రాములు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# కొత్రేపల్లి శివారులో ఫైరింగ్ శిక్షణ

**వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 22( జనం సాక్షి ) :** జిల్లా పోలీస్ శాఖ ఆద్వర్యం లో వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ ప్రారంభమైంది.వార్షిక మొబిలైజేషన్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో కొత్రేపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన ఫైరింగ్ ప్రాక్టీస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ క్షేత్రస్థాయిలో ఆయుధాల పనితీరును పరిశీలిస్తూ, వివిధ రకాల తుపాకులతో స్వయంగా ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించారు.పోలీసు సిబ్బందికి ఆయుధ వినియోగంలో ఖచ్చితత్వం, వేగం, సమన్వయం ఎంత ముఖ్యమో వివరించిన ఎస్పీ ఫైరింగ్ సమయంలో అనుసరించాల్సిన భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో, ఒత్తిడిలో కూడా సమర్థవంతంగా స్పందించేందుకు ఇటువంటి శిక్షణలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు అధికారులు మరియు సిబ్బంది తమ వృత్తిపరమైన నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆయుధాల వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండటం ప్రతి పోలీసు సిబ్బందికి అవసరమని పేర్కొన్నారు. ప్రజల భద్రతే పోలీసుల ముఖ్య లక్ష్యం కావడంతో, ఎప్పటికప్పుడు తమ సామర్థ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.వార్షిక మొబిలైజేషన్ శిక్షణల ద్వారా సిబ్బంది శారీరక ధారుఢ్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు మానసిక ధైర్యం, క్రమశిక్షణ, సమయపాలన వంటి లక్షణాలు అభివృద్ధి చెందుతాయని ఎస్పీ తెలిపారు. పోలీసు విభాగం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ ఫైరింగ్ ప్రాక్టీస్ కార్యక్రమంలో జిల్లా ఏఆర్ డిఎస్పీ వీరేష్, ఆర్ఐ నాగరాజు, శ్రీశైలం, ఆర్ఎస్ఐలు, వివిధ యూనిట్లకు చెందిన పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఎల్వోలు ప్రతి ఇంటికి వెళ్ళాలి

**కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి**



**మహేశ్వరం,ఏప్రిల్ 22( జనం సాక్షి):** బీఎల్వోలు ప్రతి ఇంటికి వెళ్లి 40 సంవత్సరాలు పైబడిన వారు 2002 సంవత్సరంకు ముందు ఎక్కడ ఓటు హక్కు ఉందో పూర్తి వివరాలను తెలుసుకొని మ్యాపింగ్ చేయాలని కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి బీఎల్వోలకు సూచించారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ముమ్మరంగా కొనసాగించాలని బుధవారం కందుకూరు,సరూర్ నగర్,సరూర్ నగర్ సర్కిల్,బడంగ్ పేట్,బాలాపూర్,మహేశ్వరం సూపర్ వైజర్లతో సమావేశం నిర్వహించారు.40 సంవత్సరాల లోపు వారిని తల్లిదండ్రులతో ప్రోజెని చేయాలన్నారు.వివరాలు సేకరించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్లు నరేష్,తాజుద్దీన్,శేఖర్,పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం నియోజకవర్గం టీఎన్జీవో నూతన కమిటీ ఎన్నిక



**మహేశ్వరం, ఏప్రిల్ 22 (జనంసాక్షి) :** టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీష్,ప్రధాన కార్యదర్శి ముజీబ్ ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి ఈశ్వర్,జిల్లా హడక్ కమిటీ సభ్యుడు శ్రీనివాస్,రంగయ్య,యశ్వంత్ సమక్షంలో బుధవారం మహేశ్వరం నియోజకవర్గం టీఎన్జీవో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నియోజకవర్గం అధ్యక్షుడిగా శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎండీ జావిద్,రాజు,నవీన్,ప్రధాన కార్యదర్శిగా ఎండీ గౌస్, జాయింట్ సెక్రెటరీలుగా అప్సిమా బేగం,నరేందర్ రెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా శ్రీరామ్, సుధాకర్, పబ్లిక్ సిటీ సెక్రెటరీగా పరమేశ్, కోశాధికారిగా అమృత వర్షిణి, ఈసీ మెంబర్లుగా పద్మ, కవితను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో పలు శాఖల ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

### మహనీయుల జాతర పోస్టర్ ను నవాబుపేట్ లో ఆవిష్కరించిన కమిటీ సభ్యులు

నవాబు పేట్ ఏప్రిల్ : చేవెళ్ల నియోజకవర్గంలోని ఈనెల 30వ తేదీ...నా మహనీయుల జాతర కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్న శుభ సందర్భంగా సంఘాల నాయకులు హాజరై జాతర కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను నెలకొల్పాలని మహనీయుల జాతర ఉత్సవాలకు కమిటీ సభ్యులు బి శివరాజ్, ఎన్ జాన్, బి శ్యామ్, ఇప్పుడు పూలు మామిడి లక్ష్మణ్, ఆర్కతల జనార్ధన్,ఆధ్వర్యంలో నవాబుపేట్ మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి అంబేద్కర్ ఆశలను నెలకొల్పాలని అన్నా బాబు పెట్ అంబేద్కర్ యువజన సంఘం జనరల్ సెక్రెటరీ శ్యామ్ వివరించారు.

# సైబరాబాద్ కార్పొరేషన్‌లో మరిన్ని క్లీన్ స్వీట్ డ్రైవ్‌లను చేపట్టాలి : అరికెపూడి



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 22 (జనంసాక్షి) :** సైబర్‌బాద్ మున్సిపల్ కార్పొరేషన్ నేతృత్వంలో నిర్వహిస్తున్న సైబరాబాద్ క్లీన్ స్వీట్ డ్రైవ్ కార్యక్రమం మెరుగైన ఫలితాలను రాబడుతుందని, ఇలాంటి మంచి కార్యక్రమాలను శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో మరిన్ని చేపట్టాల్సిన అవసరం ఉందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నేతృత్వంలో మియాపూర్ డివిజన్ పరిధి కృషి నగర్, ప్రశాంత్ నగర్, స్టాలిన్ నగర్, ఎంఎ నగర్ కాలనీలలో బుధవారం నిర్వహించిన సైబర్‌బాద్ క్లీన్ స్వీప్ డ్రైవ్ కార్యక్రమానికి మియాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ శశిరేఖ, మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఆయన హాజరై కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కృషి నగర్, ప్రశాంత్ నగర్, స్టాలిన్ నగర్, ఎంఎ నగర్ కాలనీలలో మెగా క్లిన్ స్వీప్ డ్రైవ్ ను చేపట్టడం శుభ పరిణామం అన్నారు. ఈ సందర్భంగా కాలనీలలో పేరుకుపోయిన చెత్తకుప్పలను, రోడ్ల స్వీపింగ్ నిర్వహించడంతోపాటు చెత్త సేకరణ కోసం ఒక్కో విభాగానికి ఒక ఆటో/టిప్పర్ అందుబాటులో ఉంచుకొని ఎప్పటికప్పుడు పరిశుభ్రతను చేపడుతుండడం మంచి పరిణామంగా ఆయన అభివర్ణించారు. ప్రతి కాలనీలో పరిశుభ్రమైన వాతావరణం కల్పించే దిశగా అన్నిరకాల చర్యలు చేపడుతూ అధికారులు ముందుకు సాగాలని, ఇందుకోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే అరికెపూడి భరోసాను వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ వింగ్ – – ఫుట్‌పాత్ మరియు మధ్యస్థ మరమ్మతులను చేపడుతుండగా టౌన్ ప్లానింగ్ వింగ్ ఆక్రమణల తొలగింపు, రోడ్ల విస్తరణ పై ప్రత్యేక దృష్టిని సారిస్తుందని, ఇక ఎలక్ట్రికల్ వింగ్ హ్యాంగింగ్ వైర్ల క్లియరింగ్ పై ప్రత్యేక దృష్టిని సారిస్తుండగా యూబిడి విభాగం చెట్ల కొమ్మల కత్తిరింపు, తోటల పర్యవేక్షణ తదితర అంశాల పట్ల తమ కార్యాచరణను నిర్వహిస్తుందని అధికారులు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు, జలమండలి అధికారులు, నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాల వద్దు.. మన బొంరాస్ పేట జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల ముద్దు



**బొంరాస్ పేట, ఏప్రిల్ 22(జనం సాక్షి):** 2026- 27 విద్యా సంవత్సరానికి గాను బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని కోరుతూ బొంరాస్ పేట మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బుధవారం మండల పరిధిలోని తుంకిమెట్ల,నాందర్పూర్,బురాన్పూర్ గ్రామాలలో బడిబయటి పిల్లల కోసం సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఏంఈవో హరిలాల్ మాట్లాడుతూ విద్యార్థులను ప్రైవేటు బడికి పంపకుండా బొంరాస్ పేట మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలకు పంపడం ద్వారా నాణ్యమైన విద్యతో పాటు ఉదయం పూట అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందన్నారు. ఆయా గ్రామాల్లో బడిబాట కార్యక్రమంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాకార మల్లయ్య,బాకారం చంద్రశేఖర్, అనిల్ కుమార్,లక్ష్మీకాంత్,గోపాల్, భవాని,స్రవంతి, ఇంజాజ్ హైమద్, శివరాజు, మాధవరెడ్డి, నామ్యా, సాహేబా,వందన, ఆయా గ్రామాల సర్పంచులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి

**వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి**



**బొంరాస్ పేట, ఏప్రిల్ 22 (జనం సాక్షి):** గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి, రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యుడు నర్సింలు గౌడ్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని మదనపల్లితండా, లోతుకుంటతండా, బుర్రితండా,కట్టుకాల్వ తాండాలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి సంబంధించి కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డితో కలిసి భూమి పూజ నిర్వహించారు.ఆయా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో పి.ఆర్ఏఈ సురేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంజిల్ రెడ్డి,మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ జయకృష్ణ, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు నక్షత్ర, సోని,రాజేష్,మహేశ్వరి,సర్పంచులు శంకర్,శాంతిబాయి,రేణుక,కిషన్ నాయక్, వీరేశలింగం ,నాయకులు మల్లిఖార్జున్, నరసింహనాయుడు, సంతోష్ నాయక్ పాల్గొన్నారు.

### నవీన ఆదర్శ పాఠశాలలో 39వ వార్షికోత్సవం, గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**కొడంగల్ (జనం సాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలో నవీన ఆదర్శ పాఠశాలలో పాఠశాల వ్యవస్థాపకులు డి. వెంకటయ్య, ప్రిన్సిపాల్ డివి. నరేష్ రాజ్ ఆధ్వర్యంలో పాఠశాల 39 వ వార్షికోత్సవం, గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొడంగల్ మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్, వైస్ చైర్మన్ శంకర్ నాయక్, కౌన్సిలర్ లు కృష్ణం రాజు, సయ్యద్ హమీద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నయీమ్ హాజరై విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్లు అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులలో విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సమగ్ర అభివృద్ధికి పాఠశాల కృషి చేయడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్ర మంలో రిటైర్డ్ హెచ్ఎంలు రాములు, హకిమ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఘనంగా వర్త్య విఠల్ నాయక్ దంపతుల పెళ్లిరోజు వేడుకలు

**తాండూరు ఎప్రిల్ 22(జనంసాక్షి) ;** తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ దంపతుల పెళ్లిరోజు వేడుకలు ఘనంగా తన నివాసంలో జరుపుకున్నారు.కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో 26వ వసంత పెళ్లి రోజు వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డాక్టర్ సంపత్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సిములు హాజరై విఠల్ నాయక్ దంపతులకు శాలువాతో ఘనంగా సన్మానించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ మాకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన బంధువులకు మిత్రులకు రాజకీయ నాయకులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ దంపతులు ఒకరిపై ఒకరు ప్రేమాభిమానాలను వ్యక్తం చేసుకుంటూ, తమ జీవన ప్రయాణాన్ని స్మరించుకున్నారు. దంపతులు ఇలాగే ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డ్ కౌన్సిలర్ సురేష్ నాయక్ ప్రశాంతి దంపతులు, డాక్టర్ సంపత్ కుమార్. టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు. మాజీ కౌన్సిలర్ వరాల శ్రీనివాస్ రెడ్డి. రమేష్ మరియు భాస్కర్. రవి గౌడ్. వీరారెడ్డి.కట్ట మైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు నరేష్. భాస్కర్ రెడ్డి. కుటుంబ సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ డిపో ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా సిపిఐ పార్టీ నాయకులు




బోడుప్పల్- జనంసాక్షి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులకు చేస్తున్నటువంటి సమ్మెకు మద్దతుగా మేడిపల్లి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో జేఏసీ జీ ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా నిలవడం జరిగినది. రచ్చ కిషన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులు ఈరోజు నుండి నిరవధిక సమ్మెకు దిగారు. జాయింట్ యాక్షన్ కమిటీ మార్చి 13న సమ్మె నోటీసు ఇచ్చిన 41 రోజుల తర్వాత, ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. కార్మికుల యొక్క డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఆర్టీసీ కార్మికులకు నెరవేర్చాలని మరియు కార్మికులు ముఖ్యంగా --- 2021 వేతన సవరణ 30% ఫిట్‌మెంట్‌తో అమలు, ప్రభుత్వ ఉద్యోగులతో సమానత, పెండింగ్ బకాయిలు--పదవీ విరమణ ప్రయోజనాల చెల్లింపు, డ్రైవర్లు--కండక్టర్ల ఔట్‌సోర్సింగ్ నిలిపివేత, 2019 సమ్మె కేసుల ఉపసంహరణ, సస్పెండ్ అయిన కార్మికుల పునఃస్థాపన, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం అనే డిమాండ్లతో పోరాటం చేస్తున్నారు. కావున వారి డిమాండ్ల నెరవేర్చాలని వారి డిమాండ్ లో నెరవేరేవరకు సిపిఐ పార్టీ వెన్నంటే ఉండి సమ్మెలో వారికి పూర్తిగా మద్దతుగా ఉంటూ పోరాటం వారితో ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ఏఐటీయూసీ డిప్యూటీ కార్యదర్శి దండు రమేష్, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి సిహెచ్ మాధవి, బీసీ సంఘం జిల్లా నాయకురాలు కే ప్రమీల, బి కే యం య మండల కార్యదర్శి ఒ అధ్యక్షులు కే మహాలక్ష్మి భూతం ఐలయ్య, మండల కౌన్సిల్ సభ్యురాలు ఏ రమాతార, సిపిఐ పార్టీ నాయకులు గణేష్, ఇస్త్రారి. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## తెలంగాణ ఆర్టీసీ సమ్మెకు బీఆర్ఎస్ నేతల మద్దతు

**బోడుప్పల్- జనంసాక్షి** ఆర్టీసీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవ్వడంతో కార్మిక జేఏసీ సమ్మెకు పిలునిచ్చిన నేపథ్యంలో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీర్జాదిగూడ డివిజన్ పరిధిలోని ఉప్పల్ బస్ డిపో వద్ద ఆర్టీసీ కార్మికులకు సంఘీభావంగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఆర్టీసీ సమస్యల పరిష్కారానికి పలు కీలక చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. సంస్థ బలోపేతానికి ఆర్థిక సహాయం అందించడం, ఉద్యోగుల జీతాల పెంపు, పెండింగ్ సమస్యల పరిష్కారం, కొత్త బస్సుల కొనుగోలు, డిపోల అభివృద్ధి వంటి చర్యలతో ఆర్టీసీని కాపాడారని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తోందని వారు విమర్శించారు. వెంటనే ఆర్టీసీ ఉద్యోగులతో చర్చలు జరిపి, వారి డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కౌడే పోచయ్య, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, ఆకుల మధుకర్, కందుకూరి ఆంజనేయులు, బుల్లెట్ శంకర్, అశోక్ రెడ్డి, సతీష్, శ్రీ రాములు గౌడ్, అశోక్, కిరణ్ నాయక్, పాశం నరేందర్ గౌడ్, శ్రీకాంత్, అమర్ పటేల్, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించిన మున్సిపల్ కమీషనర్ పవన్ కుమార్

**శామీర్ పేట్, ఏప్రిల్ 22(జనం సాక్షి )** అంగన్వాడీ సెంటర్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే మూడు చింతలపల్లి అంగన్వాడీ సెంటర్--2లో చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పిల్లలను అభినందించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ రేణుక, అంగన్వాడీ టీచర్ సంధ్యా రాణి కార్యక్రమాన్ని సమన్వయంగా దిగ్విజయం చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అందరిని ఆకట్టుకున్నారు. పిల్లల తల్లులు పెద్ద ఎత్తున హాజరై తమ పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేశారు. సంతోషకర వాతావరణంలో విజయవంతంగా ముగిసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.




## హకీంపేట్ ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతు తెల్పిన హైమారెడ్డి

**శామీర్ పేట్, ఏప్రిల్ 22(జనం సాక్షి )** మహిళ శక్తి మై వాయిస్ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు హైమా రెడ్డి ఆధ్వర్యంలో మీ సమస్య మా పరిష్కారం కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతుగా సంఘీభావం తెలియజేసి సమ్మెలో పాల్గొన్నారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి సర్కార్ కార్మికులకు ఇచ్చినటువంటి హామీలను తక్షణమే అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ టి సి కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.




## పోలీస్‌ల అక్రమ అరెస్టులను ఖండించండి

### టీజీఎస్ ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ



**హయత్ నగర్, ఏప్రిల్ 22 (జనం సాక్షి )** హయత్ నగర్ లో ధర్నా చేస్తున్న టీజీఎస్ ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులను అక్రమంగా అరెస్టు చేసి అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ కు తరలించిన దృశ్యం. ఇచ్చిన హామీల అమలుకై, టీజీఎస్ ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరుగు సమ్మెను జయప్రదం చేయండి డిమాండ్లు: ఆర్టిసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి. 2021 వేతన సవరణ 30% ఫిట్మెంట్ తో అమలు చేయాలి. 2025 వేతన సవరణ అమలు చేయాలి మహాలక్ష్మి పథకం కింద ప్రభుత్వం ఇవ్వాల్సిన డబ్బులు ప్రతినెల 400 కోట్లు ఆర్టీసికి ఇవ్వాలి. ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి, బెడ్ విన్నర్ పోస్టులను పర్మినెంట్ ఉద్యోగాల కింద భర్తీ చేయాలి. ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి. ఆర్టిసి ఉద్యోగులపై పనిభారాలు తగ్గించాలి, కండక్టర్, డ్రైవర్లపై కే యం పి యల్, ఈ పీకే వేధింపులు మానుకోవాలి. ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర ప్రభుత్వమే కొని ఆర్టీసికి ఇవ్వాలి, ఆర్టిసి స్థలాలను ఈవీ బస్సులకు ఇవ్వరాదు. అద్దె బస్సులను, అద్దె బస్సుల డ్రైవర్లను ఆర్టిసిలో విలీనం చేసుకోవాలి (గతంలో మాదిరిగా జాతీయం చేసుకోవాలి)గ్రేటర్ హైదరాబాద్ జోన్ లలో పనిచేస్తున్న సిబ్బందిని కరీంనగర్ జోన్, హైదరాబాద్ జోన్ లకు బలవంతగా బదిలి చేసే ఉత్తర్వులను రద్దు చేయాలి, 2019 సమ్మె కాలంలో నమోదైన పోలీస్ కేసులను ఎత్తివేయాలి. మహిళా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి. రద్దీకనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలి, అన్ని కేటగిరీలలోని ఖాళీలను భర్తీ చేయాలి. రిటైరైన ఉద్యోగుల బకాయిలను అన్నిటినీ చెల్లించాలి, చెల్లించటంతో పాటు దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు కీసర నర్సిరెడ్డి, సంజీవ, ముఖేష్, రమేష్, హరీష్, వెంకటేష్, శ్రీనివాస్, శేఖర్, రాజేందర్, కృష్ణ, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఏర్పుమల్లలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**బొంరాస్ పేట, ఏప్రిల్ 22 (జనం సాక్షి):** మండల పరిధిలోని ఏర్పుమల్ల ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సర్పంచ్ బందెయ్య, పంచాయతీ కార్యదర్శి రమేష్ రాథోడ్, ఉప సర్పంచ్ తిరుపతయ్య వినూత్నమైన బోధనా పద్ధతులతో విద్యార్థులకు వివిధ కార్యక్రమాలు చేయడం పట్ల ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, ప్రతి రోజు చదవడం ద్వారా మాత్రమే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రశాంత్ ,సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల మనోభావాలను గుర్తించి కేకే కమిటీ విధి విధానాలు మార్పు చేయాలి

## టి యు ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెనిగె విష్ణువర్ధన్

**హయత్ నగర్, ఏప్రిల్ 22 (జనం సాక్షి)** ఎల్బీనగర్ లోని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో టీయూఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెనిగె విష్ణువర్ధన్ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జెనిగె విష్ణువర్ధన్ మాట్లాడుతూ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఎంపిక విధానం లోపభూష్టంగా ఉందని తన ఆవేదనను వ్యక్తం చేశారు.తెలంగాణ ఉద్యమకారుల ఎంపిక విధానం లో ప్రభుత్వం అమరులైన కుటుంబాలను,దివ్యాంగులైన ఉద్యమకారులను, జైలుకు వెళ్లిన ఉద్యమకారులను ఆదుకోవడం తర్వాత విడతలో కేసులు ఆదుకోవడం సమంజసం కాదు అని అన్నారు.ఉద్యమకారుల ఎంపిక విధానం తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలి,దివ్యాంగులైన ఉద్యమకారులను ఆదుకోవాలి, జైలుకెళ్ళిన ఉద్యమకారులను, ఎఫ్ఐఆర్ అయ్యుండి సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరిగి ఇబ్బందులను ఎదుర్కొన్న ఉద్యమకారులను ఆదుకోవాలి, బైండోవర్, పేపర్ కటింగ్స్, వీడియో క్లిప్స్, వివిధ సంఘాలకు నాయకత్వం వహించి ఉద్యమించిన ఉద్యమకారుల ఆదుకోవాలి,ఏ, బి, సి, కేటగిరీల ఉద్యమకారులను ఏకకాలంలో గుర్తించాలి, విడతల వారీగా గుర్తించకూడదని తెలిపారు. ఈ విధమైన పద్ధతిలో కేకే కమిటీ పాటించకపోతే తెలంగాణ ఉద్యమకారుల నుండి తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరిస్తున్నాం తెలంగాణ ఉద్యమంలో అమరులైన కుటుంబాలను, ఉద్యమంలో అవయవాలు కోల్పోయిన ఉద్యమకారులను ఒకే కేటగిరీలో ఉంచాలి. తెలంగాణ ఉద్యమంలో కేసులపాలై సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా నష్టపోతు ఇబ్బంది పడుతూ సర్వస్వం కోల్పోయిన ఉద్యమకారులను జైలు కు వెళ్లిన ఉద్యమకారుల కేటగిరిలో చేర్చాలి. వివిధ సంఘాలకు నాయకత్వం వహిస్తూ ఉద్యమంలో పాల్గొన్న వారి పత్రిక వార్తలు, వీడియో క్లిప్ లను ఆధారంగా వారిని గుర్తించాలి. అంతేగాని అమరుల కుటుంబాలను దివ్యాంగులైనటువంటి ఉద్యమకారులను జైలుకు వెళ్లిన ఉద్యమకారులను మొదటి విడతలో ప్రకటించడం వల్ల మిగతా ఉద్యమకారులు మనోవేదనకు గురయ్యే అవకాశం తో క్షణిక ఆవేశంలో అఘాయిత్యాలకు పాల్పడే అవకాశం ఉందని, కాబట్టి ప్రభుత్వం ఉద్యమకారుల మనోభావాలను గుర్తించి కమిటీ విధివిధానాలు మార్చకపోతే మీ ఇళ్లను ముట్టడించడం జరుగుతుందని హెచ్చరించారు.

# విద్యార్థులు పట్టుదలతో చదవాలి

## ఎన్టీఆర్ ట్రస్ట్ ట్రస్టీ నారా భువనేశ్వరి

**మొయినాబాద్: జనం సాక్షి ఏప్రిల్ 22** విద్యార్థులు కృషి, పట్టుదలతో చదివి విద్యా సంస్థకు తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎన్టీఆర్ ట్రస్టు ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీ హిమాయత్నగర్ లోని ఎన్టీ ఆర్ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో ఇంటర్ లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి బాగా చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇక్కడ చదితే విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. విద్యార్థులకు మంచి విద్యను అందించాలన్నదే తమ లక్ష్యం అని చెప్పారు. ఈ సందర్భంగా ఎన్ టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాలతోపాటు కళాశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్ సీఈవో రాజేంద్రకుమార్, సీవోవో గోపి, అధ్యాపకులు పాల్గొన్నారు.



# తూంకుంటలో ఎస్ కె ఎం బార్ అండ్ కిచెన్ ప్రారంభించిన నాయకులు

**శామీర్ పేట్, ఏప్రిల్ 22(జనం సాక్షి )** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్,శామీర్‌పేట్ డివిజన్ తూంకుంటలో ఎస్ కె ఎం బార్ అండ్ కిచెన్ ను ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి నిర్వాహకులు ఎం.సూర్యప్రకాశ్ రెడ్డి,యస్.ప్రవీణ్ రెడ్డి,జి.భరత్ రెడ్డి,యస్.రాజశేఖర్ రెడ్డి,డి.వంశీధర్ రెడ్డి,జి.శ్రీకర్ గౌడ్ ఆహ్వానం మేరకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్,జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మధు సూధన్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు నక్క సందీప్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి వేణు గోపాల్ రెడ్డి,గూడూరు మోహన్ రెడ్డి,రాజబోయిన శ్రీనివాస్ యాదవ్,మన్నే బిక్షపతి, ప్రవీణ్ తది తరులు హాజరై నిర్వాహకులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత స్వయం ఉపాధిని ఎంచుకోవడం సమాజానికి శుభపరిణామమని అన్నారు.ఇలాంటి వ్యాపారాల ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగు తాయని అభిప్రాయపడ్డారు.నిర్వాహకులు తమ వ్యాపారాన్ని విజయవంతంగా ముందుకు తీసు కెళ్లాలని ఆకాంక్షించారు.



# ఆర్టిసి కార్మికుల సమస్యలను పరిష్కరించి సమ్మె నివారించాలి

**ముషీరాబాద్, ఏప్రిల్ 22 (జనం సాక్షి):** ఆర్టీసి లోని కార్మిక సంఘాల జెఏసి తో మరో దఫా రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కరించి, సమ్మెను నివారించాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఆర్టీసీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెకు సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేసింది. ఈ మేరకు బుధవారం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులుచుక్క రాములు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ లు ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్మిక సంఘాల జెఏసి ఇచ్చిన సమ్మె పిలుపు నేపథ్యంలో ఆర్టిసి కార్మిక సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి, సాగవేత ధోరణి సరైంది కాదనీ, రాష్ట్ర ప్రభుత్వ రవాణా శాఖా మంత్రి సమ్మె విరమిస్తేనే చర్చలు సిద్ధమనడం విడ్డూరంగా ఉందనీ, ఇది ముమ్మాటికి నియంతృత్వ ధోరణి అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటూనే గత ప్రభుత్వం మాదిరిగా కార్మిక ఉద్యమాలను అణచివేసే వైఖరి ప్రదర్శిస్తుందన్నారు. సంవత్సరాల తరబడి సమస్యలు పరిష్కారం కోసం ఎదరుచూస్తున్న కార్మికులకు పోరాటం తప్ప మరో దారి లేదని పాలకులు గ్రహించాలి. ప్రభుత్వం వెంటనే ఆ సమస్యలు పరిష్కరించి, బాధ్యతగా వ్యవహరించాలనీ, ఆ పని చేయకుండా కార్మికులను రెచ్చగొట్టడం సరైంది కాదన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కార్మికులను మోసం చేయడం సరైంది కాదన్నారు. ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టి ఆర్టిసి ని పరిరక్షించుకోవడం కోసం ఆ సంస్థలోని కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాడాలని, ఉమ్మడిగానే చర్చలు జరపాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేయకుండా వెంటనే ఆర్టీసీ కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యను పరిష్కారం చేయాలని, లేని ఎడల యావత్ కార్మికవర్గాన్ని సమీకరించి సమ్మెకు మద్దతుగా ప్రత్యక్షం పోరాటంలోకి దిగుతాయని, తర్వాత జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. సిఐటియు శ్రేణులు, అనుబంధ సంఘాలు క్షేత్రస్థాయిలో ఆర్టిసి కార్మికుల సమ్మెకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ఆర్టిసి కార్మికులను రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేయాలని, ట్రేడ్ యూనియన్ల కార్యకలాపాలపై ఆంక్షలను ఎత్తివేయాలని, విద్యుత్ బస్సుల కొనుగోలు, నిర్వహణ ఆర్టిసి సంస్థే నిర్వహించాలని, ఆర్టీసిని పరిరక్షించాలని, వేతన ఒప్పందాలతో పాటు దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం నుండి ఆర్టీసి కార్మిక సంఘాలు సమ్మెకు పూనుకున్నాయి.

# దేవనూర్ సర్పంచ్ రేణుకాదేవి కి మాతృవియోగం

**యాలాల ఏప్రిల్ 22 ( జనంసాక్షి ) :** మండలంలోని దేవనూర్ గ్రామ సర్పంచ్ రేణుకాదేవి మాతృమూర్తి స్వర్గస్తులయ్యారు.మంగళవారం రాత్రి ఆనారోగ్యంతో బాదపడుతు తుదిశ్వాస విడిచారు.వివరాలలోకి వేలితే దేవనూర్ సర్పంచ్ రేణుకాదేవి మాతృమూర్తి శారదాబాయి (95)గత కొంత కాలంగా ఆనారోగ్యంతో బాదపడుతు మృతి చెందారు.అంత్యక్రియలలో పలువురు నేతలు బందువులు, గ్రామ ప్రజలు పాల్గొని శారదాబాయి ఆత్మకు శాంతి చేకురాలని ప్రార్థించారు.మరోవైపు బిఆర్ఎస్ పార్టీ యాలాల మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి ,రాష్ట్ర నాయకులు శ్రీశైల్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ శారదాబాయి పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అదేవిధంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాములు,నాయకులు మాజీ సర్పంచ్ లు రవి గౌడ్,పటేల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ శరణు,దౌలాపూర్ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్,శంకర్ నాయక్, మాజీ ఎయంసి డైరెక్టర్ మంత్రి.వెంకటయ్య, ఉప సర్పంచ్ బోడ్క.మల్లేశం మాధవి,మెట్లి కృష్ణ,విక్రాంత్, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# స్వర్గీయ ఇంద్రారెడ్డి సేవలు చిరస్మరణీయం

## మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి

**చేవెళ్ల, ఏప్రిల్ 22 (జనంసాక్షి)** స్వర్గీయ మాజీ హోంమంత్రి ఇంద్రారెడ్డి సేవలు చిరస్మరణీయమని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి పేర్కొన్నారు. బుధవారం దివంగత మాజీ హోం మంత్రి పట్లోళ్ల ఇంద్రారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని చేవెళ్ల మండల పరిధి ఆయన స్వగ్రామం కౌకుంట్లలోని సమాధి వద్ద కుటుంబ సభ్యులతో కలిసి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి నివాళులర్పించారు. అంతకు ముందు చేవెళ్ల, ఇంద్రారెడ్డినగర్, చిట్టంపల్లిగేట్‌లోని ఇంద్రారెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితారెడ్డి మాట్లాడుతూ.. ఇంద్రారెడ్డి రాష్ట్రానికి చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని, ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఆయన చూపిన మార్గంలోనే ముందుకు సాగుతున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఇంద్రారెడ్డి ఎప్పుడూ ముందుండేవారని, రాజకీయాల్లో ఆయనకు ఉన్న నిబద్ధత, ప్రజల పట్ల ఉన్న ప్రేమ ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ సమతా వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ లు బండారి శైలజాఆగి రెడ్డి, ఎం.కల్యాణి యాదగిరి, రాష్ట్ర కనీస వేతన సలహా మండలి మాజీ చైర్మన్ పులిమామిడి నారాయణ, కౌకుంట్ల సర్పంచ్ బార్లపల్లి మల్లారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యకషుడు పెద్దోళ్ల ప్రభాకర్, పడాల ప్రభాకర్, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరత్, తల్లారం సర్పంచ్ కావలి లక్ష్మీప్రసన్నశేఖర్, మాజీ సర్పంచ్‌లు సులోచన అంజన్ గౌడ్, పట్లోళ్ల హన్మంత్ రెడ్డి, వనం మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గోనె కరుణాకర్ రెడ్డి, లక్ష్మీనర్సింహారెడ్డి, జిల్లా నాయకులు, మంగలి బాల్ రాజ్, మాజీ ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

